జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
బుధవారం 5 నవంబర్ 2025 పేజీలు : 14






2 లో..

## దర్గా గంధం ఊరేగింపు



భూసేకరణ, పునరావాస కాలనీల పనులను

# వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
- ప్రాజెక్టుల కింద బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు, ఎత్తిపోత పథకాల కింద భూసేకరణ, పునరావస పనులపై సమీక్ష

**నల్గొండ నవంబర్ 04(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

వివిధ ప్రాజెక్టుల కింద మిగిలిపోయిన భూసేకరణ పనులు, పునరావాస కాలనీల పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఇంజనీరింగ్ ,రెవిన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆమె తన చాంబర్లో జిల్లాలోని వివిధ ప్రాజెక్టుల కింద బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు, ఎత్తిపోత పథకాల కింద భూసేకరణ, పునరావస పనులపై సమీక్ష నిర్వహించారు. ఎత్తిపోతల పథకాల కింద భూసేకరణ, అవార్డుల జారీ, అటవీ భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారం, చెల్లింపులు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు, ఆయా ప్రాజెక్టుల ఇంజనీర్లు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

భూధార్ కార్డు తో భూమి

## సమస్యల సమగ్ర పరిష్కారం

### లైసెన్స్ డ్ సర్వేయర్లకు శిక్షణ

**మిర్యాలగూడ,నవంబర్ 04,( ప్రజాజ్యోతి ):**

ప్రభుత్వం భూ సమస్యలను సమగ్రంగా పరిష్కరించాలనే సంకల్పంతోనే భూధార్ కార్డుల జారీకి శ్రీకారం చుట్టిందని



మిర్యాలగూడ తహసీల్దార్ సురేష్ కుమార్ అన్నారు. భూసర్వేల శిక్షణ కోసం వచ్చిన లైసెన్సుడ్ సర్వేయర్లకుమంగళవారం శిక్షణ ప్రారంభించిన తహసీల్దార్ సురేష్ మాట్లాడారు. 20 మంది లైసెన్సుడు సర్వేయర్లకు 40 రోజులపాటు శిక్షణ ఇవ్వడంజరుగుతుందన్నారు. గ్రామాల్లో జియో ట్యాగింగ్ తో వ్యవసాయ భూముల సరిహద్దుల నిర్ధారణ కోసం భూదార్ ఉపయోగపడుతుంద న్నారు. ప్రతి కమతానికి భూదార్ కార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు.



2 లో..

విద్యతో పాటు, ఒకేషనల్

## కోర్సులు, సృజనాత్మకత అవసరం

## పంచాయతీ కార్యదర్శిపై దాడి !



2 లో

ప్రభుత్వ విద్యా, వైద్యం బాగున్నప్పుడే

## పేదలకు న్యాయం



2 లో..

# దర్గా హజ్రత్ హాజీ ఉల్ హర మైన్ దర్గా గంధం ఊరేగింపు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న హై కోర్ట్ అడ్వకేట్ ముంతాజ్ పాషా**



భువనగిరి,నవంబర్ 4

(ప్రజాజ్యోతి)తేదీ 4/11/2025 మంగళవారం రోజున భువనగిరి పట్టణంలోని స్థానిక ఈద్గ ఆవరణలో గల దర్గా హజరత్ హాజీ ఉల్ హర్మైన్ ఉర్సు ఉత్సవాల సందర్భంగా దర్గా ముతల్లి,ముంతాజ్ పాషా అధ్యక్షతన పట్టణంలోని కుమ్మరివాడ మజీద్ నుండి గంధం ఊరేగింపు కల్మే షరీఫ్ నాతే షరీఫ్,ధార్మిక పాఠాలు పటిస్తూ హైదరాబాద్ మర్ఫా డప్పు వాయిద్యాలతో మరియు పకీరుల విన్యాసాలతో గ్రంధం ఊరేగింపు ప్రారంభమై ఆజాద్ రోడ్ సమద్ చౌరస్తా మీదుగా జలీల్ పుర,హైదరాబాద్ చౌరస్తా నుండి ఈద్గ ఆవరణలో గల దర్గా వరకు కొనసాగింది. దర్గాలో చదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు జరిపి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్య క్రమంలోప్రముఖ హై కోర్ట్, అడ్వకేట్ ముంతాజ్ పాషా. డా,ఏజాస్,ఏ ఎస్ ఐ నజీర్ వక్ఫ్ ప్రొటెక్షన్ కమెటి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్ ఎండీ షాంశీ ర్ అలీ బాబర్ అలీ ఇంతియాజ్ అలీ అంజద్ అలీ ఇసాఖ్ అహ్మద్ ఎండీ, రఫీఖ్,ఎండీ వసీమ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యా, వైద్యం బాగున్నప్పుడే పేదలకు న్యాయం

**విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాలలో తమ సత్తాను చాటాలి**

**విద్యార్థులు సెల్ ఫోన్ లకు దూరంగా ఉండి క్రీడలకు దగ్గరగా ఉండాలి**

**రాష్ట్రస్థాయి మల్లఖంబ్ క్రీడల పోటీలు ప్రారంభం**

**ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**



చౌటుప్పల్, నవంబర్ 4 ( ప్రజా జ్యోతి ) : విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో తమ సత్తాను




చాటాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలోతెలంగాణ ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ, 69వ పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ట్రినిటీ విద్యాసంస్థల సౌజన్యంతో రెండు రోజులపాటు నిర్వహించే మల్లఖంబ్ రాష్ట్రస్థాయి ఛాంపియన్షిప్ క్రీడలను ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి, జాతీయ జెండా ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ భావితరాల భవిష్యత్తు విద్యార్థులదే, వారికి ఎంత చేసినా తక్కువేనన్నారు.చదువులోనే కాదు క్రీడల్లో రాణించినప్పుడే మానసికంగా శారీరకంగా దృఢంగా ఉంటారు,విద్యార్థులు సెల్ ఫోన్లకు దూరంగా ఉండి క్రీడలకు దగ్గరగా ఉండాలన్నారు. క్రీడల్లో పాల్గొనేటట్లుగా తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వ విద్య, వైద్యం బాగున్నపుడే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. గ్రామాలలో మన చిన్ననాడు ప్రభుత్వ బడులు ఎలా ఉన్నాయో ఇప్పుడు కూడా అలాగే ఉన్నాయని, ప్రభుత్వ బడులను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత మన ప్రభుత్వాలపైన



ఉందని, ప్రభుత్వ బడులలో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన కోసం నా వంతుగాకోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద కొంతమేర ప్రభుత్వ విద్యా సంస్థల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, ఇటీవల మర్రిగూడ మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో రూ. 1.50 కోట్లతో మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. సమాజసేవలో ఉన్న గొప్ప వ్యక్తులు ప్రభుత్వ బడుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ముందుకు రావాలని రాజగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. మల్లఖంబ్ క్రీడను ప్రోత్సహిస్తున్న ట్రినిటీ విద్యాసంస్థల యాజమాన్యాన్ని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, ఆర్డీఓ వెలమ శేఖర్ రెడ్డి, ఎమ్మార్వో వీరబాయి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, ఎంఈఓ గురువారావు, ట్రినిటీ పాఠశాలల యాజమాన్యం కృష్ణారావు, ఉజ్జిని మంజుల తదితరులతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని 7 ఉమ్మడి జిల్లాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శి పై దాడి !

హాలియా,నవంబర్4(ప్రజా జ్యోతి)

దాడికి పాల్పడిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి డిమాండ్ చేశారు. మంగళవారం హాలియా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. అనుముల మండలం ముక్కామల గ్రామపంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్న టి.గోవర్ధన్ రెడ్డి పై అదే గ్రామానికి చెందిన గోనే శ్రీనివాసరావు అనే వ్యక్తి ఊరి పెద్దను నేను ఉరిలో ఏ పని చేసినా నాకు తెలిపి చేయాలి,నా అనుమతి లేకుండా ఏ పని చేయవద్దు అని బెదిరిస్తూ,అసభ్య పదజాలంతో దూషించి ఆ తరువాత నా మీద దాడి చేసి గాయపరిచి విధులకు ఆటంకం కలిగించాడు.ఇట్టి విషయాన్ని పంచాయతీ కార్యదర్శి హాలియా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.కావున సంబంధిత వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. కార్యదర్శి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ సాయి ప్రశాంత్ తెలిపారు.

# విద్యతో పాటు, ఒకేషనల్ కోర్సులు, సృజనాత్మకత అవసరం

**సాంకేతికతను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులను చదువుతోపాటు, ఒకేషనల్ కోర్సులలో అభివృద్ధి పరచాల్సిన అవసరం ఉంది**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



నల్గొండ నవంబర్ 04 (ప్రజా జ్యోతి ప్రతినిధి): విద్యార్థులకు అకాడమిక్ విద్య తో పాటు, ఒకేషనల్ కోర్సులు, సృజనాత్మకత అవసరమని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. జిల్లాలోని అన్ని జూనియర్ కళాశాలలు, 9, 10 తరగతి చదువుతున్న విద్యార్థులకు ఒకేషనల్ కోర్సులలో శిక్షణ ఇవ్వడంలో భాగంగా ముందుగా వాటిపై అవగాహన కల్పించి అనంతరం సెట్విన్ ఆధ్వర్యంలో స్వల్పకాలిక వృత్తులపై శిక్షణ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని రాంనగర్ లో ఉన్న అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల/ కళాశాలలో ఒకేషనల్ ట్రైనింగ్ పై విద్యార్థినిలకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మారుతున్న సాంకేతికతను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులను చదువుతోపాటు, ఒకేషనల్ కోర్సులలో అభివృద్ధి పరచాల్సిన అవసరం ఉందని, అంతేకాక వారికి క్రియేటివిటీ కలిగించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇంజనీరింగ్, మెడిసిన్ లలో సైతం కొత్త టెక్నాలజీ అభివృద్ధి కావడం వల్ల అనేక మార్పులు చేసుకుంటున్నాయని ,భవిష్యత్తులో పోటీ పరీక్షలు ఎదుర్కొనేందుకు ఇవి విద్యార్థులకు బాగా ఉపయోగపడతాయని, అందువల్ల వీటిని దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్, కేజీబీవీ కళాశాలలు, పాఠశాలల్లో చదివే ఇంటర్, 9, 10 తరగతుల విద్యార్థులకు బ్యాచులవారిగా సెట్విన్ ద్వారా ఒకేషనల్ శిక్షణ పై వారి విద్యాసంస్థల్లోనే శిక్షణ ఇస్తామని తెలిపారు. సెట్విన్ ద్వారా ఇచ్చే కోర్సులలో వెబ్ ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటిఫికేషన్, ఎడ్యుకేషనల్, టెక్నికల్ కోర్సులు ఎన్నో ఉన్నాయని తమ అభ్యర్థన మేరకు సెట్విన్ మొత్తం ఫీజులో సగం ఫీజు రాయితీగా ఇవ్వనుందని, తక్కిన 50% ఫీజును కూడా కట్టలేని నిరుపేద విద్యార్థులకు జిల్లా యంత్రాంగా తరఫున ఫీజు చెల్లిస్తామని తెలిపారు. సెట్విన్ ద్వారా వారంలో నాలుగు రోజులు ఒకేషనల్ కోర్సులపై శిక్షణ నిర్వహిస్తామని, కేవలం రెండు నెలల నుండి ఆరు నెలల వరకు మాత్రమే శిక్షణ కార్యక్రమాలు ఉంటాయని, పాఠశాల పూర్తయిన తర్వాత ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అందువల్ల ప్రతి విద్యార్థి ఏదో ఒక వృత్తి విద్యలో శిక్షణ పొందాలని కోరారు. విద్యార్థులు వారికి ఇష్టం ఉన్న కోర్సులను ఎంపిక చేసుకుని శిక్షణ పొందవచ్చని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సెట్విన్ ద్వారా నిర్వహించే కోర్సులు, కెరియర్ గైడెన్స్ పై అవగాహన కల్పించారు. విద్యార్థులు జీవితంలో మంచి స్థానాన్ని పొందేందుకు పెద్ద లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్య సాధన కు కృషి చేయాలని, బాగా చదువుకోవాలని చెప్పారు. ఇటీవల కాలంలో మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, ఇటీవల దేశ మహిళా క్రికెట్ జట్టు వరల్డ్ కప్ సాధించడాన్ని ఆమె గుర్తు చేయడమే కాకుండా, నిఖత్ జరీనా లాగ విద్యార్థినిలు అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేయాలన్నారు.

# కోతుల దాడిలో ఎల్ఐసి రిటైర్డ్ ఉద్యోగికి గాయాలు

**కోతుల దాడుల నుంచి రక్షించాలని కోరుతున్న ప్రజలు**

**సంస్థాన్ నారాయణపురం,**

నవంబర్ 04, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మంగళవారం కోతుల దాడిలో ఎల్ఐసి రిటైర్డ్ ఉద్యోగి రాసమల్ల శివ స్వామి తీవ్రంగా గాయపడ్డారు. శివ స్వామి తన ఇంటి మొదటి అంతస్తులో పని చేసుకుని కిందకు దిగుతుండగా కోతుల గుంపు ఒక్కసారిగా మీద పడి దాడి చేశాయి. దీనితో





కోతులు నుంచి తప్పించుకునే ప్రయత్నంలో శివ స్వామి కిందపడి తలకు తీవ్రంగా గాయాలయ్యాయి. కోతుల దాడిలో అతనికి పలుచోట్ల గాయాల పాలయ్యారు. విషయము తెలిసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎండి అక్బర్ అలీ, డిసిసి కార్యదర్శి ఏపూరి సతీష్, నాయకులు అంతటి స్వామి ఏపూరి శివయ్య రాసమల్ల వీరయ్య తదితరులు పరామర్శించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం కుటుంబ సభ్యులు హైదరాబాదుకు తరలించారు. ఇది ఇలా ఉండగా గ్రామంలో కోతులు, కుక్కల బెడద ఎక్కువైందని ఆరోపించారు. ఇప్పటికే అనేకమంది కోతులు, కుక్కల దాడులతో గాయాల పాలయ్యారని, వాటి భారీ నుంచి ప్రజలను రక్షించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# చలమల్ల శ్రీనివాస్ కు గ్రామం అండగా 94 వేల రూపాయల ఆర్థిక సాయం

**రామన్నపేట నవంబర్ 4 ప్రజా జ్యోతి**

రామన్నపేట మండలం సిరిపురం గ్రామంలో చలమల్ల శ్రీనివాస్ అనే వ్యక్తి అకస్మాత్తుగా మరణించారు. వారిది పేద కుటుంబం కావడంతో వారి కుటుంబాన్ని ఆదుకోవడానికి చేయి చేయి కలుపుదాం శ్రీనివాస్ కుటుంబానికి భరోసానిద్దాం అనే నినాదానికి గ్రామానికి చెందిన వ్యక్తులు ముందుకు వచ్చి కొంగరి బాలరాజు అకౌంట్లో వేసిన డబ్బులు 94,317 రూపాయలను గ్రామ పెద్దలు అందరూ కలిసి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. వారి భార్య పిల్లలకు ధైర్యం చెబుతూ శ్రీనివాస్ లేని లోటు తీర్చలేనిదని ధైర్యంగా ముందుకు సాగాలని మీ కుటుంబానికి గ్రామం భరోసాగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో స్ఫూర్తినిస్థాయి అని అన్నారు. శ్రీనివాస్ కుటుంబానికి అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి కూడా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ అప్పం లక్ష్మీ నర్సు, మాజీ ఎంపిటిసి బడుగు రమేష్, పద్మశాలి సంఘం అధ్యక్షులు జెల్ల శ్రీనివాస్, నాయకులు గోశిక చక్రపాణి, సాయిని శేఖర్, పున్న భద్రాచలం, పున్న కనకరత్నం, చిలువేరు వెంకటయ్య, మూడుదుడ్ల రాజు, దొంత యాదగిరి, పున్న యాదగిరి, గంజి రామకృష్ణ, పున్న శివ కుమార్, సింగం ఉపేందర్ తో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.



# వైద్య విద్య ఆసక్తి,ఆరోగ్యం పై శ్రద్ధ పెంచడానికి మెడ్ ఎక్స్ 2025

## తరగతి గదిలో విన్న పాఠ్యాంశాలను మెడికల్ ఎగ్జిబిషన్లో ప్రాక్టికల్ గా ప్రదర్శన

## ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ జయలత

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 04(ప్రజాజ్యోతి):**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజ్ నందు నవంబర్ 3,4 వ తేదీలలో జరిగిన మెడ్ ఎక్స్ 2025 ఎగ్జిబిషన్ కార్యక్రమంలో పట్టణంలోని వివిధ పాఠశాలల నుంచి,ఫార్మసి,నర్సింగ్ కాలేజ్ ల నుండి 6000 వేల మంది విద్యార్థులు పాల్గొని మెడికల్ కాలేజ్ నందు ఏర్పాటుచేసిన వివిధ



విభాగాలను సందర్శించారని సూర్యాపేట మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ జయలత అన్నారు.రెండు రోజులుగా మెడికల్ కాలేజీలో నిర్వహించిన మెడికల్ ఎగ్జిబిషన్ ముగింపు సందర్భంగా మంగళవారం వివిధ రకాల మెడికల్ ఎగ్జిబిషన్ ను పరిశీలించిన సందర్భంగా ఆమె మాట్లాడారు.విద్యార్థులకు వైద్యరంగం పట్ల,ఆరోగ్యం పట్ల చెప్పాల్సిన అన్ని విషయాలను కూడా ప్రదర్శనలో సోదారణంగా, ప్రయోగాత్మకంగా వివరించినట్లు వెల్లడించారు.తరగతి గదులలో విద్యార్థులు పాఠ్యాంశాలలో నేర్చుకున్న విషయాలను మెడికల్ ఎగ్జిబిషన్ ద్వారా ప్రాక్టికల్ గా కళ్లకు కట్టినట్టుగా ప్రదర్శించడం జరిగిందన్నారు.నేడు వైద్యరంగంలో వస్తున్న వివిధ సాంకేతిక పరికరాలు,వాటి పనితీరు ఆపదలో ఉన్న వారికి ఏ విధమైన వైద్యం అందిస్తారు అనే విషయాలను ఈ ఎగ్జిబిషన్ ద్వారా విద్యార్థులకు తెలియజేసినట్లు తెలిపారు.చనిపోయిన మనిషి శరీరం చూపిస్తూ మానవ శరీరంలో వుండే వివిధ భాగాలు పనిచేసే విధానం వివరించారని తెలిపారు.అకస్మాత్తుగా గుండె ఆగిపోయిన వారికి సిపిఆర్ ద్వారా ఎలా బతికించాలి,నార్మల్ డెలివరీ ఎలా చేయాలి,పాముకాటుకి,కుక్క కాటు గురైన వారికి ఎటువంటి అందించాలి,పురుగుమందులు తాగిన వారికి ఎటువంటి ప్రాథమిక చికిత్స అందించాలి అనే విషయాలను విద్యార్థులకు అర్థం అయ్యే



విధంగా తెలియజేశామని చెప్పారు.రోడ్డు ప్రమాదాలలో గురైన వారికి తక్షణమే ఎటువంటి వైద్యం అందించాలనే విషయాల మీద ప్రాక్టికల్ గా అవగాహన కల్పించినట్లు తెలిపారు.విద్యార్థులకు వైద్య రంగం పట్ల ఆసక్తి కనపరచటానికి మెడ్ ఎక్స్ 2025 ఎంతగానో తోడ్పడిందని,విద్యార్థులు సద్వినియోగం చేసుకున్నారని ఆమె తెలిపారు.డ్రగ్స్ కు బానిసలు కావడం వల్ల ఎటువంటి నష్టం జరుగుతుంది,మన శరీరం మీద డ్రగ్స్ ప్రభావం ఏమిటి అనే విషయాలను విద్యార్థులకు వివరించామని వెల్లడించారు.టెలిఫోన్ అధికంగా వాడడం వల్ల అది మన బ్రెయిన్ మీద, ఇతర విభాగాల మీద ఏ విధంగా దుష్ప్రభావం కలిగిస్తుంద నే విషయాలను కూడా విద్యార్థులకు స్పష్టంగా వివరించినట్లు ఆమె చెప్పారు.ఏదైనా క్రైమ్ జరిగినప్పుడు అక్కడికి ఫోరెన్సిక్ నిపుణులు వెళ్లి అక్కడ ఎలా క్లూస్ సేకరించాలనే విషయం విద్యార్థులకు ప్రయోగాత్మకంగా ప్రదర్శించడం జరిగిందని వివరించారు.మహిళలకు పోషకార లోపంతో వచ్చే ఆరోగ్య సమస్యలు, మహిళకు ఎక్కువగా వచ్చే గర్భాశయ క్యాన్సర్ బ్రెస్ట్ క్యాన్సర్ గురించి,వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కూడా తెలియజేస్తున్నట్లు చెప్పారు.ఇంకా ఈ మెడికల్ ఎగ్జిబిషన్ లో పలు వైద్య విభాగాల విభాగాల అధిపతులు,ప్రొఫెసర్లు,అసిస్టెంట్ ప్రొఫెసర్లు,డాక్టర్లు చిన్నం గీత,శ్రీకాంత్, బొల్లంపల్లి బాబురావు, జటావత్ వెంకట దుర్గా శివప్రసాద్, నిషాణం గురు రాజ్, తరుణి, జిమియా, ఈశ్వరమ్మ, జల్లి పద్మజ, బుక్కె ఆనంద్ కుమార్, పారుపల్లి సతీష్, అరుణ కుమారి, శ్రీకాంత్ బట్, రాధిక, పద్మావతి, జమీమా, ఈశ్వరమ్మ, రఘురామిరెడ్డి, అర్చన,యశ్వంత్,కిరణ్మయి,వివాస్వన్, సూపరిండెంట్ ఈశ్వర్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మేళ్లచెరువు నీటి లోపల గుట్ట.. పైన మరో గుట్ట

**మేళ్లచెరువు నీటిలో అందమైన గుట్టల వరుసలు..**



**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 04, (ప్రజాజ్యోతి) :**

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని భారీ గుట్టల మధ్యలో నీటి లోపల గుట్టల వరుసలతో అందంగా కనిపిస్తున్న ఈ తటాకం పేరే మేళ్లచెరువు. మంగళవారం మధ్యాహ్నం ఈ చెరువు నీటిలో గుట్టల వరుసలు అందంగా కనిపిస్తూ వీక్షకులను ఇలా కనువిందు చేస్తున్నాయి. 5 ఏళ్ల తర్వాత ఈ చెరువు పూర్తిగా నిండడంతో



ప్రజలు, రాజకీయ నాయకులు తండోపతండాలుగా చెరువు దగ్గరికి వచ్చి చెరువు అందాలను చూస్తూ మైమరిచిపోతున్నారు.



# అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### అభివృద్ధిలో నిర్లక్ష్యానికి గురవుతున్న తుంగతుర్తి

### మల్లె పక్క సాయిబాబు: బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి

**తుంగతుర్తి, నవంబర్ 4,(ప్రజా జ్యోతి):**

మొంథా తుఫాను కారణంగా పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరాకు 50 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని బిజెపి పార్టీ సూర్యపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తుంగతుర్తి మండల కేంద్రంలో మొంథా తుఫాన్ ప్రభావం కారణంగా నీట మునిగిన పంట పొలాలను, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన అనంతరం తుంగతుర్తి,వెలుగుపల్లి రోడ్డు లో ఉన్న వర్షాలకు పూర్తిగా ధ్వంసం అయిన కల్వర్టును స్థానిక నాయకులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. కల్లాలలో ఉన్న తడిసి మొలకెత్తిన ధాన్యాన్ని తరుగు లేకుండా కొనుగోలు చేయాలని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో ఆలస్యం కాకుండా వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని,పత్తి రైతును ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వాలు మారిన, పాలకులు మారిన వారు వచ్చినప్పుడల్లా రోడ్లను బాగు చేస్తామని చెప్పడం తప్ప, ఎక్కడ వాటిని ఆచరణలో పెట్టిన పాపన పోలేదని దుయ్యబట్టారు. మండల కేంద్రం నుండి సూర్యాపేటకు వెళ్లే ప్రధాన రహదారి కల్వర్టు పూర్తిగా ధ్వంసం అయ్యి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.గతంలో ఈ ప్రాంతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన సంకినేని వెంకటేశ్వరరావు హయాంలో వేసిన రోడ్లు తప్ప అనంతరం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్,బిఆర్ఎస్ ప్రభుత్వాలు ఒక్క రోడ్డును కూడా వేయలేదని




మండిపడ్డారు. ఈ రోడ్డు వెడల్పు పనులకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ శంకుస్థాపన చేయగా, ఎన్నికల సందర్భంగా వాయిదా పడ్డ రోడ్డు పనులు అనంతరం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు మందుల సామెల్ శంకుస్థాపన చేసి రెండు సంవత్సరాలు గడుస్తున్న నేటికీ ఈ రహదారి నిర్మాణం జరగకపోవడం శోచనీయమన్నారు. ఈ రహదారి నిర్మాణం కొరకు ఆరు కోట్ల రూపాయలు డ్రా చేసుకొని కేవలం మోరీ లు వేసి వదిలేశారని అన్నారు.శంకుస్థాపనలకే పరిమిత మవుతున్న తుంగతుర్తి నియోజకవర్గం ఎప్పుడు అభివృద్ధి చెందుతుందో పరిపాలించే నాయకులకే తెలియాలని ఎద్దేవా చేశారు.స్థానిక ఎమ్మెల్యే స్పందించి ఈ రోడ్డు వెడల్పు పనులను పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాగరాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ కత్తుల నరేష్, పార్టీ సీనియర్ నాయకులు గాజుల మహేందర్, ఉప్పుల లింగయ్య, అంబటి రమేష్, యల్లబోయిన భిక్షం, రఫీక్, సుధాకర్, సాయికృష్ణ, నవీన్ పాల్గొన్నారు.

# మీసాల లచ్చయ్య కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివి

### అమీనాబాద్ మాజీ సర్పంచ్ డా.ముత్తినేని కోటేశ్వరావు



**అనంతగిరి, నవంబర్04(ప్రజాజ్యోతి)**

మీసాల లచ్చయ్య కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివనీ అమీనాబాద్ మాజీ సర్పంచ్ డా.ముత్తినేని కోటేశ్వరావు అన్నారు.మంగళవారం మండలంలోని అమీనా బాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మీసాల లచ్చయ్య అనారోగ్యంతో మృతి చెందారు.ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ తరఫున మాజీ సర్పంచ్ డాక్టర్ ముత్తినేని కోటేశ్వరరావు పార్టీ నాయకులతో కలిసి మీసాల లచ్చయ్య పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మీసాల లచ్చయ్య చివరి క్షణం వరకు పార్టీ జెండాను తన భుజాలపై వేసుకుని కాంగ్రెస్ కార్యకర్తగా పార్టీ కోసం కృషి చేశారాన్నారు.పేదరికంలో అనేక ఇబ్బందుల్ని ఎదుర్కొంటూ మృతి చెందిన లచ్చయ్య కుటుంబానికి కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.గ్రామంలో ప్రతి పార్టీ కార్యకర్త మీసాల లచ్చయ్య ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

# నడిగూడెం సాయి మందిరంలో అఖండ సాయి నామ సంకీర్తన ప్రారంభం.

**నడిగూడెం, నవంబర్ 4 ,ప్రజా జ్యోతి:**

నడిగూడెంలో శిరిడి సాయిబాబా మందిరం 24వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం అఖండ సాయి నామ సంకీర్తన 24 గంటల పాటు సాయి సంకీర్తన కార్యక్రమం కొనసాగుతుంది. బుధవారం ఉదయం 7 గంటల వరకు మందిర ప్రాంగణం సాయి నామస్మరణతో భక్తులతో ప్రత్యేక సాయి సత్సంగం కార్యక్రమాలు నిర్వహిస్తారు.ఈ సందర్భంగా ఏకాహం కార్యక్రమ నిర్వహణ కోసం దాతృత్వం చాటుకున్న సారెడ్డి వీరారెడ్డి ,స్వేచ్ఛ దంపతులను కమిటీ సభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో సాయి సేవా సమితి అధ్యక్ష కార్యదర్శులు రేపాల పురుషోత్తం ఎం.వి.రమణారావు మహేష్ మందిర పూజారి రాజశేఖర్ శర్మ బాలాజీ నాయక్ డి శ్రీనివాసరావు అప్పారావు వందనపు సూర్యప్రకాశరావు చిల్లంచర్ల సత్యనారాయణ కృష్ణయ్య విజయ రామారావు విజయ ఉషారాణి భక్తులు పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం

### మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,మొగలాయికోట మాజీ సర్పంచ్ లింగా రాఘవరెడ్డి

**అనంతగిరి ,నవంబర్ 04(ప్రజాజ్యోతి)**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గడప గడప ప్రచారంలో భాగంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇంచార్జిగా వ్యవహరిస్తున్న మదురానగర్ లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,మొగలాయికోట మాజీ సర్పంచ్ లింగా రాఘవరెడ్డి పాల్గొన్నారు.స్థానిక నాయకులతో కలిసి చేపట్టిన ఈ ప్రచారంలో కార్యకర్తలు ఆయన ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్ ను జూబ్లిహిల్స్ ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడం అత్యవసరం అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే



అభివృద్ధి, సంక్షేమం,గతంలో కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధి పనులే ఇందుకు నిదర్శనం అని ఆయన తెలిపారు.నవీన్ యాదవ్‌ను గెలిపిస్తేనే నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కారమవుతాయని,మౌలిక వసతులు మెరుగుపడతాయని, నిరుద్యోగులు,మహిళలు,పేద వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ కట్టుబడి ఉందని తెలిపారు.ప్రజలంతా ఆలోచించి,స్థిరమైన, సంక్షేమ పాలన అందించే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు హస్తం గుర్తుకు ఓటు వేసి, భారీ మెజారిటీతో గెలిపించాలని నాయకులు కోరారుకచ్చితంగా యువకుడు అయినా మా అభ్యర్థి నవీన్ యాదవ్ ను ఇక్కడి ప్రజలు గెలిపిస్తారని తెలిపారు.

# అయ్యప్ప కోవెలలో అన్న ప్రసాద వితరణ

**అనంతగిరి, నవంబర్ 4 (ప్రజాజ్యోతి)**

తెలంగాణా శబరిమల గా పేరుగాంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి సూచనలతో దీక్షా ధారణ స్వాములకు నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ ఇరవై తొమ్మిదవ (29) రోజు సుమారుగా 310 మందికి పైగా స్వాములు బిక్ష స్వీకరించినారు.ఈ కార్యక్రమంలో కొండపల్లి వాసు గురుస్వామి, పందిరి వీరయ్య,కొండపల్లి వేణుగోపాల్ రావు, కక్కిరేణి ప్రభాకర్, గాదం శ్రీను,గరిడేపల్లి ఉపేందర్,నరసింహారావు, ఐ.వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



# చిరుధాన్యాలపై మహిళలకు అవగాహన




**పెన్ పహాడ్ నవంబర్ 4(ప్రజా జ్యోతి):**

కృషి విజ్ఞాన కేంద్రం లో వ్యవసాయ శిక్షణ పొందుతున్న ఏలూరు లోని సెయింట్ థెరీసా మహిళా వ్యవసాయ కళాశాలలో వ్యవసాయంపై నాలుగవ సంవత్సరము చదువుతున్న విద్యార్థినీలు మంగళవారం జాతీయ దివాస్ సందర్భంగా చిరుధాన్యాల వాడకం పై మహిళలకు అవగాహన కల్పించినారు. గ్రామీణ వ్యవసాయ కార్యానుభవ కార్యక్రమం ఆర్ ఏ డబ్ల్యు ఈ పి కింద వ్యవసాయ విద్యార్థులు, జీవనోపాధి మరియు వ్యవస్థాపకతపై ఒక కార్యక్రమాన్ని నిర్వహించినారు.
గడ్డిపల్లిలోని రైతుల సహకార సంఘం కార్యాలయం ఆవరణలో జీవనోపాధి మరియు వ్యవస్థాపకతపై కార్యక్రమాన్ని నిర్వహించినారు. మహిళా సాధికారత, కిచెన్ గార్డెన్, చిరుధాన్యాల విలువ ఆధారిత ఉత్పత్తులు చిరుధాన్యాలు వాడకంపై మహిళలకు పలు సూచనలు చేసినారు. ఈ రకమైన స్వయం ఉపాధి వారికి ఆర్థికంగా ఏ విధంగా సహాయపడుతుందో సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త వ్యవసాయ విస్తరణ అధికారి పి అక్షిత్, కృషి విజ్ఞాన కేంద్రం గృహవిజ్ఞాన పీ ఏ ఓం సైన్స్ ఎన్ సుగంధి ఈ కార్యక్రమంలో పాల్గొని మహిళలకు చిరుధాన్యాల వాడకంపై పలు సూచనలు చేసినారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీలు రేచల్, అంజలి, అలక్రిత, దీపిక, సిరి,మహిళలు పాల్గొన్నారు..

# వినియోగదారులకు నాణ్యమైన సేవలందించడమే మా లక్ష్యం - డీ.ఇ విద్యాసాగర్

**కొండా మల్లేపల్లి, నవంబర్ 4, (ప్రజాజ్యోతి) :**

విద్యుత్ వినియోగదారులందరికీ మెరుగైన, నాణ్యమైన సేవలందించడమే విద్యుత్ శాఖ యొక్క ప్రధాన ధ్యేయమని డివిజన్ ఇంజనీర్ (డీ.ఇ) విద్యాసాగర్ తెలిపారు. మంగళవారం ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా సిబ్బందితో కలిసి దేవరకొండ రోడ్డులో గల విద్యుత్ యంత్రికలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పరిసరాలను శుభ్రం చేయడంతో పాటు యంత్రాల పనితీరును పరిశీలించారు. ప్రతి వారంలో మంగళ, గురు, శనివారాలు ఉదయం ఒక గంటసేపు ప్రజాబాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డీ.ఇ తెలిపారు. విద్యుత్ వినియోగదారులకు ఏవైనా సమస్యలు తలెత్తినట్లయితే సమీప విద్యుత్ సిబ్బందికి లేదా తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారం కోసం వెంటనే చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ కే. వాణిపాల్, సబ్ ఇంజనీర్ మల్లేష్, చందు, రవి, నవీన్, శంకర్, హాథిరామ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్యకరమైన 'సాగు'కు.. సాయిల్ హెల్త్ కార్డు





## రైతునేస్తం ప్రోగ్రాంకు రైతులు తప్పనిసరిగా హాజరు కావాలి - జిల్లా వ్యవసాయ అధికారి పి.శ్రావణ్ కుమార్

**మిర్యాలగూడ, నవంబర్ 04,( ప్రజాజ్యోతి ):**

ఆరోగ్యకరమైన సాగుకు ప్రభుత్వం అందించే సాయిల్ హెల్త్ కార్డు ఉపయుక్తంగా ఉంటుందని,ప్రభుత్వం అందిస్తున్న రైతునేస్తం కార్యక్రమానికి రైతులంతా తప్పనిసరిగా హాజరుకావాలని జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయిస్ శ్రవణ్ కుమార్ కోరారు. మంగళవారం దామరచర్ల మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు సాయిల్ హెల్త్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయిల్ హెల్త్ కార్డులో ఎరువుల వాడకం ఎలా చేయాలో పూర్తి వివరాలు ఉన్నాయని వాటి ప్రకారం ఎరువుల వినియోగం జరపటం వలన ఆరోగ్యకరమైన పంటలు, అధిక దిగుబడితో అందుతాయని అన్నారు. విచ్చలవిడిగా ఎరువుల వాడకం వలన భూసారం కూడా తగ్గిపోతుందని, ప్రభుత్వం సూచించిన విధంగా హెల్త్ కార్డులను అనుసరించి ఎరువుల వినియోగం చేపట్టడం వలన ఆరోగ్యకరమైన పంటలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఇంచార్జ్ ఏ డి ఏ ధీరావత్ సైదా నాయక్, మండల వ్యవసాయ అధికారిని ఋష్యేంద్రమణి, ఏ ఈ ఓ లు సైదులు, పార్వతి, పుల్లారెడ్డి, ప్రియాంక, రైతులు నామిరెడ్డి మట్టా రెడ్డి కొడాలి ప్రభాకర్, రాంబాబు, నాగరాజు, రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 15న ప్రత్యేక లోక్ అదాలత్

**- నిర్వహణ ఏర్పాట్లు, సమన్వయం చేసుకోవాలి**

**- ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శిరీష**

**రామన్నపేట, నవంబర్ 04 ప్రజా జ్యోతి**




ఈ నెల 15న నిర్వహించే ప్రత్యేక లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకునేలా, పరిష్కార మార్గం చూపాలని రామన్నపేట సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులతో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్.శిరీష సమక్షంలో సమన్వయ సమావేశం నిరహించారు. ఈ సమావేశంలో జడ్జీ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న కేసులు వేగవంతంగా పరిష్కారం అయ్యేలా అన్ని విభాగాల అధికారులు, న్యాయవాదులు, సంబంధిత సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు. లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించుకోవడానికి కక్షిదారులకి అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్. వేంకటేశ్వర్లు, రామన్నపేట, వలిగొండ, ఎస్ఐ లు డి.నాగరాజు, యుగేందర్ గౌడ్, నాగరాజు, తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

**రాజాపేట, నవంబర్ 4, (ప్రజా జ్యోతి)**

రాజాపేట మండలం బొందుగుల గ్రామానికి చెందిన తరిగొప్పుల తిరుపతి (46) ఆర్థిక ఇబ్బందులు కుటుంబ ంలో నెలకొన్న సమస్యల కారణంగా ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేసిన ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఈనెల 2వ, తేదీన లారీ డ్రైవర్ అయిన తరిగొప్పుల తిరుపతి పురుగుల మందు తాగి అనారోగ్యానికి గురి కావడంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్న తిరుపతి 3వ, తేదీన మృతి చెందగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# హరీష్ రావును పరామర్శించిన బిసి నేత జూకంటి ప్రవీణ్

రాజాపేట, నవంబర్ 4, (ప్రజా జ్యోతి) మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు ఇటీవల మరణించగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ మంగళవారం హైదరాబాదులో హరీష్ రావుని కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సత్యనారాయణ రావు మరణంతో తన్నీరు కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయన్నారు. హరీష్ రావును పరామర్శించిన వారిలో బిఆర్ఎస్వి జిల్లా నాయకులు మోత్కుపల్లి నవీన్ కుమార్, బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ జూకంటి జానకి రాములు, బిఆర్ఎస్ నాయకులు తాడూరి రవి, భూపతి బాలకిషన్ లు ఉన్నారు.



# వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించాలనే జీవో 34ను అమలు చేయాలి.

**3 ఏండ్లు గడిచిన అమలుకు నోచుకోని జీవో అమలు**

**నవంబర్ 10న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా.**

**ఎన్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్**

**రామన్నపేట నవంబర్ 4 ప్రజా జ్యోతి**

జిల్లా కేంద్రములోని సంఘం కార్యాలయం ములో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఉద్దేశించి ఎన్ పి ఆర్ డి జిల్లా అధ్యక్షు కార్యదర్శులు సురూపంగా ప్రకాష్ వనం ఉపేందర్ గార్లు వారు మాట్లాడుతూ...లివికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించాలనే జీవో 34ను అమలు చేయాలని నవంబర్ 10న జిల్లా కలెక్టర్ కార్యాలయల ముందు ధర్నా నిర్వహిస్తున్నామని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కమిటీ ప్రకటిస్తుంది.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం 34 ద్వారా మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు వికలాంగుల సంక్షేమ శాఖ మధ్య జిల్లాలో అందుబాటులో ఉన్న ఉద్యోగులను సర్దుబాటు చేసి వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించాలని 2022 డిసెంబర్ 2వ తేదీన ఉత్తర్వులు ఇచ్చింది. ప్రభుత్వం జీవో ఇచ్చి 3 సంవత్సరాలు అవుతున్న అమలు కావడం లేదు.వికలాంగుల సంక్షేమం కోసం నిర్వహణ కోసం అసిస్టెంట్ డైరెక్టర్ ను జిల్లా స్థాయిలో తిరిగి నియమించాలని ప్రభుత్వం జీవో విడుదల చేసింది. గతంలో వికలాంగుల సంక్షేమ శాఖను మహిళా,శిశు సంక్షేమ శాఖలో విలీనం చేసిన వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించాలని గతంలో విడుదల చేసిన ఉత్తర్వులను ప్రభుత్వం రద్దు చేసింది.జిల్లా స్థాయిలో వికలాంగులకు సమర్థవంతమైన సేవలు అందించడానికి మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ నుండి వికలాంగుల సంక్షేమ శాఖను విభజించాలని గత ప్రభుత్వం నిర్ణయం చేసింది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 23 నెలలు అవుతున్న జీవో నెం 34 అమలు కోసం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం వేలాది ఉద్యోగాలను కొత్తగా నియమించడం జరిగింది. వారిలో నుండి వికలాంగుల సంక్షేమ శాఖను అవసరమైన ఉద్యోగులను నియమించడానికి అవకాశం ఉన్న ప్రభుత్వం ప్రయత్నం చేయలేదని వారు అన్నారు.వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా




కొనసాగించాలని గత ప్రభుత్వం హయాంలో అనేక ఉద్యమాలు నిర్వహించడం జరిగింది. పోరాటాలకు తలొగ్గి తెరాస ప్రభుత్వం జీవో విడుదల చేసింది. విడుదల అయిన జీవోను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్యం చేస్తుంది.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జీవో నెం 34 ను అమలు చేయాలని నవంబర్ 10 నాడు కలెక్టర్ కార్యాలయల ముందు జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కమిటీ కోరుతుంది. ఈ కార్యక్రమానికి జిల్లాలోని వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సురుపంగ ప్రకాష్ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోల్లపల్లి స్వామి జిల్లా కోశాధికారి కొత్త లలిత తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ షాక్ తో గేదె మృతి



నాంపల్లి,నవంబర్,04(ప్రజా జ్యోతి):విద్యుత్ తీగ తగిలి గేదె మృతి చెందిన సంఘటన నాంపల్లి మండలం పెద్దాపురం గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికుడు కడారి నరసింహకు చెందిన గేదె రోజు మాదిరిగానే పొలాలలో మేతకు వెళ్లిన సమయంలో కిందపడి ఉన్న విద్యుత్ తీగ తగిలి షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. రైతు కుటుంబం కన్నీరు పెట్టుకుంది. రైతుకు కొద్దిలో కరెంట్ షాక్ ప్రమాదం తప్పింది. సుమారుగా రూ.లక్ష విలువ చేసే గేదె మృతి చెందిందని తెలిపారు.రైతుకు తగిన నష్ట పరిహారం అందించాలని స్థానికులు కోరారు.

# 4లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి : ఏఐటీయూసీ నాయకుడు ఎండీ ఇమ్రాన్

**రాజాపేట, నవంబర్ 4, (ప్రజా జ్యోతి)**

సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల హక్కులను హరించే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకోవచ్చిన 4 లేబర్ కోడ్ లను వెంటనే ఉపస%శీ%హరించు కోవాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి గోరేటి రాములు, ఎండీ ఇమ్రాన్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రాజపేట మండలం బేగంపేట గ్రామంలో ఏఐటీయూసీ ముఖ్య నాయకుల సమావేశం బహుపేట వెంకటయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్బంగా ఇమ్రాన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 8 గంటల పని దినాన్ని 12 గంటలకు మారుస్తూ కార్మికులను బానిసలుగా మార్చే ప్రయత్నం చేస్తుందని వాటిని కార్మికులు ఐక్యంగా పోరాడి తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని, కనీస వేతనం ప్రతి కార్మికునికి నెలకు 26 వేలు మరియు కనీస పెన్షన్ నెలకు రూ 5 వేలు ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని, ప్రభుత్వ రంగ సంస్థల్లో 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఉపసంహరించుకోవాలి, స్కీమ్ వర్కర్ లను క్రమబద్ధీకరించి ఉద్యోగ భద్రత కల్పించాలనీ, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, ఫ్రీ బస్సుతో ఉపాధి కోల్పోయిన ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని, మధ్యాహ్న భోజన వంట కార్మికులకు ప్రభుత్వమే వంట గ్యాస్ మరియి నిత్యవసర వస్తువులు సరఫరా చేయాలని, ఆటో మరియు హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నూతనంగా జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన చిగుర్ల లింగం గారికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుర్ల లింగం, ఏఐటీయూసీ జిల్లా కమిటీ సభ్యులు మూల పోచయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బాహుపేట వెంకటయ్య, ఆకుల శ్రీశైలం, జమాచెట్టు వెంకటేష్, పెద్దోళ్ల సంతోష్, ఒగ్గు కరుణాకర్, రేణుక, కనకవ్వ, అంజయ్య, జహంగీర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# తప్పిన పెను ప్రమాదం..!

**ట్రాక్టర్ ను డీ కొట్టిన ట్రావెల్స్ బస్సు**

**4గురికి గాయాలు**

**మిర్యాలగూడ, నవంబర్ 04,( ప్రజాజ్యోతి ):**

ఇటీవల తెలుగు రాష్ట్రాల్లో వరుస బస్సు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని మాడుగులపల్లి మండలం కుక్కడం శివారులో మంగళవారం తెల్లవారుజామున చెర్రీ ట్రావెల్స్ కు చెందిన ప్రైవేట్ బస్సు డాక్టర్ను వెనక నుండి బలంగా ఢీకొట్టడంతో నలుగురికి గాయాలు కాగా పెను ప్రమాదం తృటి లో తప్పింది. ఎస్సై కృష్ణయ్య తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ మండలంలోని టీక్యాతండాకు చెందిన నిరంజన్ వరి పొట్టు వాహనంపై డ్రైవర్ గా పనిచేస్తుంటాడు అదే తండాకు చెందిన



కూలీలు నీల, మిర్యాలగూడ పట్టణంలోని షాబునగర్ కు చెందిన నిరంజన్, కల్లేపల్లి గ్రామానికి చెందిన రమేష్, సౌజన్య లతో కలిసి మాడుగుల పల్లి మండలం తోపుచర్ల నుండి వరిపొట్టు తీసుకొచ్చేందుకు బయలుదేరారు. ఈ క్రమంలో కావలి నుండి హైదరాబాదు వెళుతున్న బస్సు కుక్కడం సమీపంలో ట్రాక్టర్ను వెనుక నుండి బలంగా ఢీకొట్టడంతో డాక్టర్ పల్టీ కొట్టగా అందులోని కూలీలు




డివైడర్ లపై పడి గాయాలపాలయ్యారు. బస్సు ముందు భాగం ధ్వంసం అయిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో దాదాపు 45 మంది ప్రయాణికులు ఉన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. బస్సులోని ప్రయాణికులను సురక్షితంగా వేరే బస్సులో వారి గమ్యస్థానానికి పంపించారు. ప్రమాదానికి కారణమైన బస్సును పోలీస్ స్టేషన్కు తరలించి, బాధితుడు రమేష్ ఫిర్యాదు మేరకు బస్సును నిర్లక్ష్యంగా నడిపి ప్రమాదానికి కారణమైన డ్రైవర్ వంగపాటి బాల అంకయ్య పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ ప్రమాదంలో బస్సు ప్రయాణికులు సురక్షితంగా బయటపడటంతో అంత ఊపిరి పీల్చుకున్నారు.



# రైతుల వెన్ను విరిచిన వాన... నేలకొరిగిన వరి చేను...

**అనంతగిరి నవంబర్ 04(ప్రజాజ్యోతి):**

అన్నం పెట్టే రైతన్న కన్నీరు పెట్టాల్సిన దుస్థితి నెలకొంది.పంట దిగుబడి అంతంత మాత్రంగానే ఉన్నప్పటికీ చేతికి అందిన కొద్ది మాత్రం పంట సైతం మొంథా తుఫాన్ దెబ్బకు నీట మునిగి వర్షానికి నీటిలో తేలి ఆడుతుండడంతో రైతన్నలు తీవ్ర నష్టాన్ని చవిచూశారు.మండలంలోని వెంట్రామపురం గ్రామానికి చెందిన రైతులు చల్ల రామారావు 6 ఎకరాలు,గొల్లపల్లి రవి 3ఎకరాలు వరి పొలాలు తుఫాను ఈదురు గాలులతో పొట్ట కొచ్చిన పంట నెలవాలి నీటిపాలైం.పంట నీట మునగడంతో ఆరుగాలం కష్టించిన కష్టానికి పెట్టుబడి సైతం ఫలితం లేకుండా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వేల రూపాయలు అప్పులు తెచ్చి





వ్యవసాయం సాగు చేస్తున్నామనీ, మెంత తుఫాన్ కారణంగా పంట నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. నీట మునిగిన పంటను పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందించాలని వ్యవసాయ అధికారులకు సమాచారం అందించిన స్పందించడం లేదని ప్రభుత్వం,ఎమ్మెల్యే,మంత్రి తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

# ఐకెపి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

**పెన్ పహాడ్, నవంబర్ 4(ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం సింగారెడ్డి పాలెం రైతులు వారి గ్రామంలో ఐకెపి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సీనియర్ అసిస్టెంట్ రాధా కి మహిళా సమైక్య కార్యాలయంలో ఏపీఎం అంజయ్య కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గ్రామంలో ఆరు సంవత్సరాల నుండి సంఘ బంధ సభ్యురాల ఆధ్వర్యంలో ఐకెపి కేంద్రాన్ని విజయవంతంగా నడిపించారని అదేవిధంగా ఈ సంవత్సరం కూడా మా గ్రామంలో ఐకెపి కేంద్రాన్ని ఏర్పాటు చేసి మా రైతుల సమస్యలను తీర్చాలని, వేరే గ్రామానికి వెళ్లి ధాన్యం అమ్మాలంటే




ఇబ్బందులు తలెత్తుతున్నాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగలింగం, పేర్ల లింగయ్య, హేమాద్రి, నల్లయ్య, సైదులు, గుండాల లింగయ్య,ఖమాంపటి లింగయ్య, గోపి, రామయ్య, పేర్ల వెంకన్న, చిన్న నాగయ్య, మహేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# లోలెవల్ వంతెనకు తాత్కాలిక మరమ్మతులు

**హాలియా,నవంబర్4(ప్రజా జ్యోతి)**

అనుముల మండలం పేరూరు గ్రామశివారులోని లో లెవెల్ వంతెన ఇటీవల వర్షాలకు దెబ్బతినడంతో పాటు కోతకు గురైంది.ఈ వంతెన వలన సుమారు 20రోజుల నుంచి ఆరు గ్రామాలకు రాక పోకలు బంద్ అయ్యాయి.వంతెన లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి మంగళవారం తన సొంత నిధులతో వంతెనకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పేరూరు లో లెవల్ వంతెన



తాత్కాలిక మరమ్మతులు చేయించారు.ఇది ఇలా ఉండగా బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా పేరూరు గ్రామాల్లోని శివాలయానికి భక్తులు పోటెత్తనున్నారు.ముందస్తుగా పేరూరు గ్రామానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పేరూరు గ్రామశివారులోని లోలెవల్ వంతెనకు తాత్కాలిక మరమ్మతులు చేయడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# గొర్రెలను కాపాడేందుకు వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకొనే ఒకరు గల్లంతు కాగా మరొకరు పరిస్థితి విషమం

**కోదాడ టౌన్,నవంబర్ 04 (ప్రజా జ్యోతి):**

గొర్రెలను కాపాడేందుకు వెళ్లి ఒకరు గల్లంతు కాగా మరొకరి పరిస్థితి విషమంగా మారింది ఈ సంఘటన కోదాడ పట్టణంలోని బాలాజీ నగర్ గ్రామ శివారులో కూడా మేజర్ కాలువలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికుల తెలిపిన వరాల ప్రకారం బాలాజీ నగర్ గ్రామానికి చెందిన వీరబాబు తిరుపతయ్య గొర్రెలను మేపుకుంటూ జీవనం కొనసాగిస్తుండేవారు. రోజువారి క్రమంలో భాగంగానే మేజర్ కాలువ పక్కనే గొర్రెలు వేపుతో ఉన్న క్రమంలో గొర్రెలు మంచినీటి కోసం కాలువలోకి దిగడంతో వాటిని పైకి అందించేందుకు వీరబాబు తిరపయ్య కాలువలకి దిగడంతో నీటి ఉధృతిని అంచనా వేయకపోవడంతో కాలువలోకి కొట్టుకుపోయారు. తిరపయ్య నీటి ప్రవాహానికి గల్లంతయ్యాడు.వీరబాబు కేకలు వేయడంతో అక్కడే పనిచేస్తున్న కంకర మిల్లు చెందిన వ్యక్తులు వచ్చి వీరబాబును కాపాడి 108 సాయంతో కోదాడ ప్రభుత్వ వైద్యశాల తరలించారు. ప్రస్తుతం వీరబాబు పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కొరకు సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



# బాల్యావివాహాలపై విద్యార్థినిలకు అవగాహన :అనుముల సీడీపీఓ రామావత్ శాంతి



**నిడమానూరు, నవంబర్ 04(ప్రజాజ్యోతి):**

నిడమానూరు మోడల్ స్కూల్ ,ఎర్రబెల్లి హైస్కూల్ లో విద్యార్థినిలకు ,కిషోర బాలికలకు ,బాల్య వివాహాలపై, బాలికల అక్రమ రవాణా, చైల్డ్ అబ్యూసెస్ స్కూల్ డ్రాప్ ఔట్స్ పై అనుముల సీడీపీఓ రమావత్ శాంతి,ఏసీడీపీఓ సువర్ణ లు అవగాహన కల్పించారు . అదేవిధంగా బాల్యవివాహాలు వల్లన కలిగే నష్టాలు గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో సూపెర్వైజర్ లు సైదా బేగం, ఫరీదా బేగం , మోడల్ స్కూల్ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి , సంధ్య, పద్మావతి, స్వాతి హెూం, అంగన్వాడీ టీచర్స్ రాజేశ్వరి ,అలివేలు, ,పాల్గొన్నారు.

# పుట్టినరోజు సందర్భంగా వాటర్ ప్లాంట్ బహుకరణ

**ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలి**

**డాక్టర్ దాచేపల్లి సుధీర్ కుమార్ స్వరూపలక్ష్మి**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 04(ప్రజాజ్యోతి):**

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన మన అమ్మ హాస్పిటల్ ఎండీ,ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ దాచేపల్లి సుధీర్ కుమార్ అన్నారు.మంగళవారం డాక్టర్ సుధీర్ కుమార్ తన పుట్టినరోజు సందర్భంగా తాను చదువుకున్న నూతనకల్ మండలం ఎర్ర పహాడ్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన రూ.50 వేల విలువ ప్యూరిఫైడ్ ఆర్వో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించి మాట్లాడారు.తన పుట్టినరోజు సందర్భంగా తాను



చదువుకున్న పాఠశాలపై మమకారంతో విద్యార్థుల కొరకు ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయటం ఆనందంగా ఉందన్నారు.తాము చదువుకున్న ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి చేయూతని అందించాలని కోరారు.ప్రతి ఒక్కరు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వరూపలక్ష్మీ, దాచేపల్లి అంజయ్య, పాఠశాల హెచ్ఎం అనంతుల కళావతి,టీచర్లు భాగ్యలక్ష్మీ, సవీందర్ రెడ్డి, ఏపీసీ చైర్ పర్సన్ ధర్మారపు వెంకటమ్మ, కొమ్మనబోయిన అనిల్, అనంతుల బిక్షపతి, శ్రీను, నాగలింగం, అశోక్, నాగిరెడ్డి, వెంకన్న, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వరద నీరు పట్టణంలో ఆగకుండా పక్కా ప్రణాళికలు

## డ్రైనేజీ, వరద నీరు ఆగకుండా చర్యలు

## సర్వీస్ రోడ్లలో ప్రవహిస్తున్న వరద నీటిని పరిశీలించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



**చౌటుప్పల్, నవంబర్ 4 ( ప్రజా జ్యోతి ) :**

చౌటుప్పల్ పట్టణంలో ఎంత పెద్ద వర్షం వచ్చిన వరద నీరు, డ్రైనేజీ నీరు ఎక్కడ ఆగకుండా పక్కా ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. చౌటుప్పల్ పట్టణంలోని వరద ప్రభావిత ప్రాంతాలను ఆర్డిఓ వెలమ శేఖర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్రాంరెడ్డి తదితర అధికారులు, స్థానిక నాయకులతో కలిసి మంగళవారం పరిశీలించారు. చౌటుప్పల్ పట్టణంలోని ఊర చెరువు వర్షం నీటికి నిండి అలుగుబోయడంతో జాతీయ రహదారి వెంట సర్వీస్ రోడ్డుపై నుంచి పారుతున్న వరద నీరును ఎమ్మెల్యే స్వయంగా తిరిగి పరిశీలించారు. వలిగొండ రోడ్డులో లోతట్టు ప్రాంతాలు నీట మునగకుండా వరద నీరును పరిశీలించి, నీటిని మళ్ళించడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అధిక వర్షాలతో చెరువులన్ని నిండుకుండలా మారి పడ్డ చినుకు పడ్డట్లే వరద రూపంలో కిందికి వస్తుందని, చెరువులు నిండిన తర్వాత వచ్చే వరదతో గతంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ ఎడమ వైపు ఉన్న ప్రాంతమంతా వారం రోజులపాటు నీటిలోనే ఉండేదన్నారు. ఈ వరద ముప్పును ముందే ఊహించి ఈసారి



పెద్దగా వరద రాకుండా డైవర్షన్ చేసామన్నారు. నేషనల్ హైవే అథారిటీ సర్వీస్ రోడ్ పక్కన డ్రైన్ నిర్మించడం వల్ల కాలనీలలో పడిన భారీ వర్షాల నీరు కిందికి రాకుండా డ్రైన్ అడ్డంకిగా మారిందని, దీంతో సర్వీస్ రోడ్డుపై వరద నీరు చేరిందన్నారు. నేషనల్ హైవే అథారిటీ కేవలం రోడ్డు పైన పడిన వర్షపు నీరు వెళ్లడానికి సరిపడా మాత్రమే సైడ్ డ్రైను ఏర్పాటు చేసి నందున చెరువు అలుగు నీరు అందులో పట్టక బయట నుండి ప్రవహిస్తుంది అన్నారు. భవిష్యత్తులో ఎంత పెద్ద వర్షం వచ్చినా కూడా ఎటువంటి వరద ఇబ్బందులు కలగకుండా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తామని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తెలిపారు. ఆయన వెంట

స్థానిక మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పబ్బు రాజు గౌడ్, కొయ్యడ సైదులు గౌడ్, మోగుదాల రమేష్ గౌడ్, పాక చిరంజీవి యాదవ్, బత్తుల విప్లవ్ కుమార్, ఊడుగు శ్రీనివాస్ గౌడ్, బొడిగె బాలకృష్ణ, సందగళ్ళ సతీష్, ఊడుగు రమేష్ గౌ ఉన్నారు.

# పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తున్న ఆటోలు సీజ్...



**హాలియా,నవంబర్4(ప్రజా జ్యోతి)**

ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ ఐ సాయి ప్రశాంత్ హెచ్చరించారు. మంగళవారం హాలియా పట్టణంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పరిమితికి మించి కూలీలను తీసుకువెళుతున్న ఆటోలను నిలిపివేసి డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చి 4 ఆటోలను సీజ్ చేశారు. ప్రయాణికులను సామర్థ్యానికి మించి ఎక్కించడం ప్రమాదానికి కారణం అవుతుంధని,అత్యాశతో నియమాలు అతిక్రమస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించా రు. నిబంధనలు ఉల్లంఘించి ప్రయాణికులను తరలిస్తే ఆటోలు సీజ్ చేస్తున్నట్లు ఎస్ ఐ సాయి ప్రశాంత్ తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తిచేసుకుని గృహప్రవేశాలు చేసుకోవాలి

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనుల పరిశీలన

## ...జెడ్పి సీఈవో శోభారాణి



**చౌటుప్పల్, నవంబర్ 4 ( ప్రజా జ్యోతి )**

: ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తమ ఇండ్ల నిర్మాణం పనులను వేగవంతంగా పూర్తి చేసుకుని గృహాలను ప్రారంభించుకోవాలని యాదాద్రి భువనగిరి జెడ్పి సీఈవో శోభారాణి తెలిపారు. చౌటుప్పల్ మండలంలోని కొయ్యలగూడెం గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను మంగళవారం ఆమె పరిశీలించారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని జడ్పీ సీఈవో శోభారాణి సందర్శించి లబ్ధిదారు నామని జయమ్మ తో కలిసి కొత్త ఇంట్లో పాలు పొంగించారు. వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీఈఓ శోభారాణి దేవలమ్మ నాగారంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రంను సందర్శించారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులు మార్కెట్కు తీసుకువచ్చిన ధాన్యమును ఎప్పటికప్పుడు కొనుగోలు చేయాలని, మార్కెట్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సీఈఓ సూచించారు.



# రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు కోటి రూపాయలు పరిహారం ఇవ్వాలి

బీఎస్పీ జిల్లా నాయకులు మేడి వాసుదేవ్

నార్కట్ పల్లి, నవంబర్ 4 ( ప్రజా జ్యోతి): సోమవారంతెల్లవారుజామున చేవెళ్ల సమీపంలో మీర్జాగూడ ప్రాంతంలో జరిగిన బస్సు ప్రమాదం రాష్ట్ర ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని, ఈ ప్రమాదానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహిస్తూ మృతులకు ఒక్కొక్కరికి కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలని , బహుజన్ సమాజ్ పార్టీ నల్లగొండ జిల్లా నాయకులు మేడి వాసుదేవ్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి అధికార ప్రతిపక్షాలు ఒకరిని ఒకరు తిట్టుకోవడం మానేసి ప్రజా అభివృద్ధి సంక్షేమ మీద దృష్టి చారించాలని సూచించారు. రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు మంత్రులు వాళ్లు రోడ్లమీద ప్రయాణించేటప్పుడు పూర్తి బందోబస్తుతో , పెద్ద పెద్ద కాన్వాయలతో ప్రయాణాలు చేస్తారని, వారికి ప్రమాదాల విలువ తెలువదని ఒకవేళ తెలిసి ఉంటే రాష్ట్రంలోని రోడ్లను పూర్తిస్థాయిలో బాగు చేసేవారని , ఇలా అమాయక ప్రజల ప్రాణాలు పోయేవి కావని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నిలిచిపోయిన రోడ్ల నిర్మాణాలను పూర్తిచేసి అమాయక ప్రజలను ప్రమాదాల భారం నుంచి రక్షించాలని డిమాండ్ చేశారు.



# చెరువులో జారిపడి వ్యక్తి మృతి

## తంగడపల్లి గ్రామంలో విషాదం

**చౌటుప్పల్, నవంబర్ 4 (ప్రజా జ్యోతి ) :**

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లి గ్రామంలో మంగళవారం సాయంత్రం విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామ సమీపంలోని తంగడపల్లి చెరువు నిండి అలుగు పారుతుండడంతో చెరువు ను చూడడానికి మరొకరితో కలిసి వెళ్లిన గ్రామానికి చెందిన సామకూర రాజయ్య (53) ప్రమాదవశాత్తు చెరువులో జారిపడి మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తంగడపల్లి గ్రామానికి చెందిన సామకూర రాజయ్య మరొక వ్యక్తితో కలిసి తంగడపల్లి చెరువును చూడడానికి వెళ్లి



కట్టపై నిలబడి చెరువును చూస్తుండగా కాలు జారుపడి చెరులో



రాజయ్య పడిపోయారు. వెంట వెళ్లిన వ్యక్తి తెరుకునే లోపు రాజయ్య చెరువులో మునిగిపోయాడు. ఈ విషయాన్ని రాజయ్య వెంట వెళ్లిన వ్యక్తి ఫోన్ ద్వారా గ్రామస్తులకు సమాచారం అందించారు. ఘటనా స్థలంకు చేరుకున్న గ్రామస్తులు రాజయ్య ను చెరువులో నుండి బయటకు తీశారు. కానీ రాజయ్య చెరువులో జారీ పడడం వల్ల చెరువులో ఉన్న బండరాళ్ల దెబ్బ తగిలి మరణించాడు. రాజయ్య మరణ వార్తతో తంగడపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతునికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లుగా ఇన్స్పెక్టర్ మన్మథ కుమార్ తెలిపారు.

# భూములు కోల్పోయిన రైతులకు తగిన నష్టపరిహారం ఇవ్వాలి

## సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్

**నల్గొండ నవంబర్ 04(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

ఉదయ సముద్రం ప్రాజెక్టు కాలువ కింద వట్టిమర్తి గ్రామంలో భూములు కోల్పోయిన రైతులకు తగిన నష్టపరిహారం ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండల కేంద్రంలో సోమవారం నాడు ఆయన రైతులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం చిట్యాల , నార్కట్ పల్లి మండలాల పరిధిలో వట్టిమర్తి తో పాటు ఇతర గ్రామాల లో





త్రవ్వే కాలువల కింద భూములు కోల్పోయిన రైతులకు భూ సేకరణ చట్టం 2013 ప్రకారం నష్ట పరిహారం చెల్లించాలని కోరారు.జాతీయ రహదారి వెంబడి ఎకరానికి రెండున్నర కోట్ల రూపాయల చొప్పున రేటు ఉండగా, జాతీయ రహదారి కి అరకిలో మీటరు దూరంలో ఉన్న భూమిని రెండు, మూడు లక్షల రూపాయలు చొప్పున పరిహారం ఇస్తామని ప్రభుత్వం ప్రకటించటం విచారకరం అని అన్నారు.రైతుల కోసం వట్టిమర్తి లో ఏర్పాటు చేసిన గ్రామ సభకు సంబందిత ఉన్నతాధికారులు హాజరు కాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు.తగిన నష్టపరిహారం ప్రకటించకపోతే రాజకీయాలకు అతీతంగా సిపిఎం ఆధ్వర్యంలో రైతులను సమీకరించి ఆందోళనలు చేపట్టవలసి వస్తొందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మాజీ యం పి పి జొర్రీగల శ్రీనివాసులు, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహా, మండల నాయకులు చింతపల్లి క్రిష్ణయ్య,లడే రాములు,దూదిగామ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ గెలుపు ఖాయం

**- మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముత్యాల మహిపల్ రెడ్డి**



**భూదాన్ పోచంపల్లి, నవంబర్ 04 (ప్రజాజ్యోతి)**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపు ఖాయమని మాజీ భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముత్యాల మహిపల్ రెడ్డి అన్నారు. భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆదేశానుసారం జూబ్లీహిల్స్ లోని పోలింగ్ బూత్ 330లో భూదాన్ పోచంపల్లి బి.ఆర్.ఎస్ నాయకులు ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూబ్లీహిల్స్ లో మాగంటి సునీత గెలుపు ఖాయం అని మాజీ సీఎం కేసిఆర్ హైదరాబాదులో చేసిన అభివృద్ధిని చూసి 30 వేల ఓట్ల మెజార్టీతో విజయం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ కందాడి భూపాల్ రెడ్డి, మాజీ వైస్ ఛైర్మన్ బత్క లింగస్వామి, పగిళ్ళ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని తీన్మార్ మల్లన్నకి వినతి పత్రం అందజేత

**నార్కట్ పల్లి, నవంబర్4( ప్రజా జ్యోతి ):**

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం విచ్చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకి స్వాగతం పలుకుతూ వినతి పత్రం అందజేసిన ఎస్ఎఫ్ఐ నేతలు మహాత్మ గాంధీ విశ్వవిద్యాలయంలో అనేక సమస్యలు పైన ఎన్నిసార్లు విసి , రిజిస్టర్ అధికారులకు హెచ్చరించిన సమస్యలను పట్టించుకోకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విశ్వవిద్యాలయంలో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని హాస్టల్స్ లో మాలిక సదుపాయాలు వెంటనే కల్పించి అసలు రక్షణ పరిష్కరించాలని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయానికి 1000 కోట్లు బడ్జెట్ కేటాయించాలని విశ్వవిద్యాలయంలో సెల్ఫ్, ఫైనాన్స్ కోర్సులు



ఉన్నాయి. వాటిని వెంటనే రెగ్యులర్ చేయాలి అలాగే ఇతర కొత్త కోర్సులు కూడా కల్పించాలని విశ్వ విద్యాలయంలో బ్యాంకు సదుపాయం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ ఎస్ఎఫ్ఐ కమిటీ సభ్యులు రవికుమార్ ,అఖిల్, సాయి, మధు, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# నిడమనూరు ప్రాధమిక వైద్యశాలను జిల్లా డిఎంహెచ్ వో ఆకస్మిక తనిఖీ

**నిడమానూరు, నవంబర్ 04(ప్రజాజ్యోతి):**

నిడమనూరు ప్రాధమిక వైద్యశాలను మంగళవారం నల్లగొండ జిల్లా వైద్యశాఖ అధికారి పి శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీ చేశారు . ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యశాలకు సిబ్బంది







సమయపాలన పాటించాలని ఆయన సూచించారు.అదేవిధంగా వైద్యశాలలో ల్యాబ్ ను, మెడిసిన్ స్టోరేజి గదిలోని మందులను తనీఖీ చేశారు.అదేవిధంగా వైద్యం కోసం ఆసుపత్రికి వచ్చే రోగులకు,ప్రజలకు కూర్చునే హల్ లో అన్ని ఏర్పాట్లను పరిశీలించి వారికి సౌకర్యాలు ఉన్నాయో లేవో అని అడిగి తెలుసుకున్నారు.అనంతరం వైద్యశాల సిబ్బంది హాజరు పట్టికను,రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఆయన వెంటడిప్యూటీ డిఎం హెచ్ వోలు డాక్టర్లు రవి,గీతావాణీ, నిడమానూరు వైద్యాధికారులు డాక్టర్ అరవింద్ ,రమ్య,సిహెచ్వొ రమేష్,ఎల్ టి కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌పై ప్రశంసలు కురిపించిన ఫిన్లాండ్ అధ్యక్షుడు

**హైదరాబాద్,**

ప్రపంచ రాజకీయాల్లో భారత్ ప్రాముఖ్యత అంతకంతకూ పెరుగుతో న్న వేళ, ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా, చైనాల తర్వాత ప్రపంచంలో తదుపరి సూపర్ పవర్‌గా భారత్ నిలుస్తుందని ఆయన జోస్యం చెప్పారు. అదే సమయంలో, ఇంతటి ప్రాధాన్యత కలిగిన భారత్‌కు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం లేకపోవడం సరికాదని స్పష్టం చేశారు.ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన, తాను భారత్‌కు గొప్ప అభిమానినని పేర్కొన్నారు. విదేశీ వ్యవహారాల్లో భారత్ అనుసరిస్తున్న స్వతంత్ర విధానాలను ఆయన ప్రశంసించారు.

# రజక వృత్తిదారులకు రక్షణ చట్టం తీసుకురావాలి

## రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య

**చిట్యాల నవంబర్ 04 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

రజక వృత్తిదారుల మీద ఇప్పటికీ సామాజిక దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్నాయని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య ఆవేదన వ్యక్తం చేశారు. చిట్యాల పట్టణ కేంద్రంలో సోమవారం నాడు జరిగిన రజక వృత్తిదారుల సంఘం మండల మహాసభ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమాజంలో దళితుల తర్వాత కుల వివక్షతకు గురౌతున్న సేవా కులాలలో రజక, నాయీ బ్రాహ్మణ వంటి వృత్తిదారులు ఉన్నారని చెప్పారు. దాడులు, దౌర్జన్యాలు పెరుగుతున్నందున రజక వృత్తిదారులకు రక్షణ చట్టం తీసుకురావాలని కోరారు. గ్రామాలలో ఇనాం, లావణ్య పట్టా, అసైన్డ్ భూములు అన్యాక్రాంతం కాకుండా భూమి మీద ఉన్న వారికి హక్కు పత్రాలు అందజేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. రాష్టంలో లక్ష మంది రజక వృత్తిదారులు ఉన్నారని, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని, వారి సంక్షేమం కోసం 150 కోట్ల రూపాయలు




కెటాయించినా, తగిన బడ్జెట్ కెటాయించక పోవడం విడ్డూరం గా ఉందని విమర్శించారు. జిల్లా అధ్యక్షులు చెర్కు పెద్దులు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న మోడ్రన్ దోభీ ఘాట్ లకు తగిన నిధులు మంజూరు చేసి నిర్మాణాలు పూర్తి చేయాలని కోరారు. ఐతరాజు యాదయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఆమనగంటి స్వామి, రుద్రారపు పెద్దులు, జిల్లా కమిటీ సభ్యులు ఆమనగంటి నరేష్, మండల నాయకులు అక్కెనపల్లి నాగయ్య, ఐతరాజు నర్సింహా, పాలమాకుల అర్జున్, గోలి మహేష్, మాజీ యం పి టి సి మెంబర్ ఎద్దులపురి క్రిష్ణ,దామనూరి కనకయ్య, ఐతరాజు మాధవి సైదులు, అమరోజు రాములు, బాతరాజు జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంస్థను బలోపేతం చేయడమే లక్ష్యం

## కొత్త పార్టీ ఏర్పాటు వార్తలను ఖండించిన కవిత

## పత్తి రైతుల కష్టాలపై కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నిర్లక్ష్యంగా ఉన్నాయని విమర్శ

## రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ హామీలు అమలు కాలేదు

**హైదరాబాద్,**

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కొత్త పార్టీ అంశంపై స్పందించారు. మార్చి-ఏప్రిల్‌లో కొత్త పార్టీ పెట్టబోతున్నారనే ప్రచారాన్ని కవిత ఖండించారు. అలాంటిదేమీ లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం తాను చేపట్టిన 'జాగృతి జనం బాట' కార్యక్రమం ఏప్రిల్ 13న ముగుస్తుందని తెలిపారు. ఇది రాజకీయ ఎజెండా కాదని, ప్రజల సమస్యలను తెలుసుకుని సంస్థను బలోపేతం చేయడమే లక్ష్య మని వివరించారు. ఈ నాలుగు నెలల పాటు ప్రజలతోనే ఉంటానని, పాత, కొత్త కార్యకర్తలు తమతో కలిసి పనిచేసేందుకు ముందుకు వస్తున్నారని కవిత పేర్కొన్నారు. అదే సమయంలో, రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రభుత్వానికి పత్తి రైతుల సమస్యల కన్నా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక మీదే ఎక్కువ శ్రద్ధ ఉందని ఆమె ఆరోపించారు. ఆదిలాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆమె, రాష్ట్రంలో ఏ ఒక్క రైతు కూడా సంతోషంగా లేడని ఆవేదన వ్యక్తం చేశారు. మొంథా తుపాను కారణంగా పత్తిలో తేమ శాతం పెరిగి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని కవిత తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించడంలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు విఫలమయ్యారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఉన్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా పత్తిలో తేమ శాతాన్ని 20-25 శాతం వరకు అనుమతించాలని కేంద్ర మంత్రిని కోరనున్నట్లు వెల్లడించారు. "జూబ్లీహిల్స్‌లో రైతులు ఉంటే మా కష్టాలు తీరేవి" అని రైతులు వాపోతున్నారని ఆమె వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వరంగల్‌లో రైతు డిక్లరేషన్ ప్రకటించి మాటలు చెప్పారే తప్ప, ఒక్క హామీని కూడా అమలు చేయలేదని విమర్శించారు. ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని కూడా ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని కవిత ఆరోపిం చారు. ఈఎంఐల రూపంలో చెల్లిస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు పట్టిం చుకోకపోవడంతో పేద విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని అన్నారు. ఈ విషయంలో ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు తలపెట్టిన బంద్‌కు తెలంగాణ జాగృతి పూర్తి మద్దతు ఇస్తుందని ఆమె స్పష్టం చేశారు.

# డిసెంబర్ 15లోగా సమగ్ర నివేదిక సమర్పించాలి

## కథనాల ఆధారంగా కమిషన్ చర్యలు

## చేవెళ్ల బస్సు ప్రమాదం.. సుమోటోగా స్వీకరించిన హెచ్‌ఆర్‌సీ

**హైదరాబాద్,**

రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో జరిగిన బస్సు ప్రమాద ఘటన రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. ఈ ప్రమాదం ఎన్నో కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. తమ వారిని కోల్పోయి కుటుంబసభ్యులు గుండె లవిసేలా రోదించారు. చేవెళ్ల బస్సు ప్రమాద ఘటనను రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ (హెచ్‌ఆర్‌సీ) సుమోటోగా తీసుకుని కేసు నమోదు చేసింది. మీడియా ఛానల్స్, పలు పత్రికల్లో వచ్చిన కథనాల ఆధారంగా కమిషన్ చర్యలు తీసుకుంది. ఈ సంఘటనపై డిసెంబర్ 15లోగా సమగ్ర నివేదిక సమర్పించాలని రోడ్లు రవాణా, భవనాల శాఖ, హెూంశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీలకు కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. రంగారెడ్డి జిల్లా కలెక్టర్, ఆర్టీసీ ఎండీ, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా హైదరాబాద్ రీజినల్ ఆఫీసర్ కు కూడా నివేదిక సమర్పించా లని హెచ్‌ఆర్‌సీ ఆదేశించింది. మరోవైపు చేవెళ్ల బస్సు ప్రమాదంపై పోలీసుల విచారణ కొన సాగుతోంది. ప్రమాదం జరిగిన స్థలాన్ని డీజీపీ శశిధర్ రెడ్డి, సీపీ అవినాష్ మహంతి, ఇతర పోలీ స్ ఉన్నతాధికారులు పరిశీలించారు. కాగా... నిన్న(సోమవారం) తెల్లవారుజామున తాండూరు నుంచి హైదరాబాద్‌కు బయలుదేరిన ఆర్టీసీ బస్సు చేవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదానికి గురైంది. బస్సును కంకర లోడ్‌తో వెళ్తున్న లారీ బలంగా ఢీకొట్టింది. దీంతో లారీలో ఉన్న కంకర మొత్తం బస్సులో కుప్పగా పడిపోయింది. ఈ ప్రమాదంలో 19 మంది అక్కడికక్కడే మృతి చెందారు. మరో 34 మంది గాయపడటంతో వారిని స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. టిప్పర్ అతివేగం కారణంగానే ప్రమాదం జరిగిందని పోలీసులు నిర్ధారించారు.